RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పంబిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 123 పేజీలు - 06 వెల - 02/- గురువారం 27 మార్చి 2025



## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య వివరాలు 2లో

## పంబన్ బ్రిడ్జికి త్వరలో మోడీ ప్రారంభోత్సవం



**అక్షర వేదం/చెన్నై,మార్చి 26:** తమిళ నాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం తో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్ తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధాని స్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవ ల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళ నాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయ న తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యే క గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచి పోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

● స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు ● మీడియాతో విపక్షనేత రాహుల్



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి 26:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడే ందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు వివరాలు 2లో



## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు
- శిథిలాలు తొలగిస్తే.. మృతేల సంఖ్యపై స్పష్టత
- నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన

**అక్షర వేదం/భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 26:** భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది. వివరాలు 2లో

## అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

- కేటీఆర్ వర్సెస్ భట్టి
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ వివరాలు 2లో



## తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
- గత బిఆర్ఎస్ భుత్వం లాగా వ్యవహరించడం లేదు
- శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు వివరాలు 2లో

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు వివరాలు 2లో

## అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కస్తున్నారు

- సభా నిబంధనలకు విరుద్దంగా సిఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు
- అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ వివరాలు 2లో

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజా స్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడంలేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## ఉప్పల్ స్టేడియానికి ప్రత్యేక బస్సులు


**- క్రికెట్ లవర్స్‌కు ఆర్టీసి శుభవార్త**

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ప్రారంభమై.. మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగుతున్న క్రమంలో ఉప్పల్ స్టేడియంలో కూడా పలు మ్యాచ్‌లు నడుస్తున్నాయి. ఇప్పటికే ఓ మ్యాచ్ పూర్తయ్యింది. మరిన్ని మ్యాచ్‌లు నడవబోతున్నాయి. ఈ క్రమంలో తమ అభిమాన జట్లకు సపోర్ట్ చేస్తూ.. ఫ్యాన్స్ స్టేడియంలో సందడి చేస్తున్నారు. అలా స్టేడియంకు వెళ్లే ఫ్యాన్స్ కోసం ఆర్టిసి శుభవార్త అందించింది. ఐపిఎల్‌కి వచ్చే ఫ్యాన్స్‌కి ఇబ్బందులు కలుగకుండా గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్‌కు ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు- ప్రకటించింది. గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి 60 ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేయనున్నారు. ఉప్పల్‌లో ఐపిఎల్ మ్యాచులు జరిగే తేదీల్లో అంటే మార్చి 27, ఏప్రిల్ 6, ఏప్రిల్ 12, ఏప్రిల్ 23, మే 5, మే10, మే 20, మే 21 తేదీల్లో ఈ బస్సులు అందుబాటు-లో ఉండనున్నాయి.

## అసెంబ్లీలో ఆసక్తిగా మారిన కూనంనేని వ్యాఖ్యలు

**● టూరిజంను అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచన**

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో చర్చకు దారితీశాయి. ఆయన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురించి చేసిన వ్యాఖ్యలు విపరీతంగా ఆకర్షించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 'ఏ ఇజం లేదు.. టూరిజమే ముఖ్యం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో కోపాన్ని కలిగించినప్పటికీ.. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే.. ఖర్చు లేనిది ఏదైనా ఉంది అంటే అది టూరిజమే అని అన్నారు. తెలంగాణలో పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూనంనేని మరిన్ని సూచనలు చేశారు. ఆయన ప్రతిపాదించిన వాటిలో నేలకొండపల్లి, పాపికొండలు, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలని.. ఈ ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా మార్చాలని కోరారు. తెలంగాణలో పర్యా టక రంగం పెరిగితే.. ఆర్థిక వృద్ధి కూడా పెరిగిపోతుందని ఆయన వివరించారు.



## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

(మొదటి పేజీ తరువాయి)

చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతు న్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతు న్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మీ.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్‌ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్‌ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు.శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

## భూభారతిపై వాడీవేడి చర్చ

**● భూభారతి కాదు..భూహారతి అన్న పల్లా ● ధరణి పేరుతో బిఆర్ఎస్ దగా చేసింది ● అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం ● పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం ● వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్**



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు. వాళ్లకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని పొంగులేటి చెప్పారు. ధరణి పోర్టల్ పై ప్రజలు తీర్పు ఇచ్చారు.. మా సభ్యులే కాదు.. మీ వైపు ఉన్న సభ్యులు కూడా ఇబ్బంది పడ్డారు.. ధరణిలో ఏర్పడిన సమస్యలతో తమ భూముల సమస్యలు పరిష్కారం కోసం నా దగ్గరికి పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నారు వెల్లడించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూ భారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం.. బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు. మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు.. ధరణి తెచ్చి రూల్స్ అసలు ఫ్రేమ్ చేయలేదు.. మేము చట్టం తెచ్చి రూల్స్ సిద్ధం చేస్తున్నాం.. మీరు మాకు చెప్పడం ఎందుకు అని ప్రశ్నించారు. పేదలకు మేము ఇందిరమ్మ ఇండ్ల ఇస్తున్నాం.. వాళ్ళ మాదిరిగా మేము పార్టీల కార్యకర్తలు ఇవ్వం అని తెలిపారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇక, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ సర్పంచ్.. మీలాగా బీఆర్ఎస్ నాయకులను పెట్టలేదు.. సభను పదే పదే తప్పుదోవ పట్టిస్తున్నారు అని మంత్రి పొంగులేటి తీవ్రంగా మండిపడ్డారు.

## అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లా డాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు-ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.

## తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

(మొదటి పేజీ తరువాయి)



రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబం ధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.

# మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



అక్షర వేదం/వనపర్తి :వనపర్తి జిల్లా 22 వ వార్డులో మరణించిన ఎండి సలీం కుటుంబానికి 5000 రూ.లు ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 22 వ వార్డుకు చెందిన ఎండి సలీం ఈరోజు మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది టీపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు చీర్ల రాజేష్ బాలరాజు అంజి సాగర్ కృష్ణ అంజి వెంకటేష్ వార్డు నాయ కులు అందరు కలిసి మరణించిన ఎండి సలీం మృతదేహానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# తెలంగాణ స్టేట్ రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ వనపర్తి జిల్లా మెంబర్‌గా మహమూద్ జంగీర్ భాష



అక్షర వేదం/వనపర్తి: తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ స్థానిక నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆశీస్సులతో తెలంగాణ స్టేట్ రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ వనపర్తి జిల్లా మెంబర్ గా మహమూద్ జంగీర్ భాష ని నియమించినందుకు జంగీర్ భాష తెలంగాణ రాష్ట్ర మంత్రిపొన్నం ప్రభాకర్ కు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఆస్తి పన్నుపై 90% వడ్డీ మాఫీ నగర ప్రజలకు ఊరట

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



అక్షర వేదం/వరంగల్: వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో నగర ప్రజలకు భారీ ఊరట లభించింది. ఆస్తి పన్నుపై పేరుకుపోయిన వడ్డీ బకాయిలలో 90% రాయితీతో వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటిఎస్) పథకాన్ని అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జిహెచ్ఎంసి)లో అమలవుతున్న ఈ పథకాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ (జి.డబ్ల్యూ.ఎం.సి) లో కూడా అమలు చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి అసెంబ్లీలో వినతిని లేవనెత్తారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలోని ఇతర పట్టణ స్థానిక సంస్థలకు కూడా విస్తరించాలని సభ్యులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. నాయిని రాజేందర్ రెడ్డి అభ్యర్థనకు అనుకూలంగా స్పందించిన ప్రభుత్వం, రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో ఈ పథకాన్ని అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2024%-%2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిల సూత్రప్రాయ మొత్తాన్ని చెల్లించినవారికి పేరుకుపోయిన వడ్డీపై 90% రాయితీ వర్తించనుంది. ఈ నిర్ణయంపై నగర ప్రజలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆర్థిక భారం తక్కువయిందని వారు పేర్కొన్నారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలోని కాలనీలో కాసుల కోసం, మంచినీటి పైపుల పేరుతో రోడ్లన్నీ ధ్వంసం చేసిన మునిసిపాలిటీ



అక్షరవేదం/వనపర్తి: కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ లేని అధికారులు, ప్రజా ప్రతినిధులు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని అధికారులను తొలగించండి. అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా.ఈరోజు18 వ వార్డు, ఐదవ వాడు ఇతర కాలనీలలో ప్రజల కోరిక మేరకు పర్యటించిన ఐక్యవేదిక. అక్కడి పరిస్థితులు, ప్రజల బాధలు చూసి చలించిన ఐక్యవేదిక. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, పలు అభివృద్ధి పనులు పేరిట రోడ్లన్నీ ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ, ధ్వంసం చేసిన రోడ్లను మళ్లీ వేయకపోవడం ప్రశ్నిస్తూ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మంచినీటి పైపుల పేరుతో కాంట్రాక్టర్ విచ్చలవిడిగా రోడ్లన్నీ ధ్వంసం చేశారని, వాటిని పూర్తి చేయకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వారిపై పర్యవేక్షణ లేని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, వేసిన పైపులైన్లు అసంపూర్తిగా వదిలేశారని, దానివల్ల నీరు వృధా అవుతుందని, మిషన్ భగీరథ నీరు వస్తున్న సమయంలో ఈ బోర్డులు ఈ వన్ ఇంచ్ పైప్ లైన్ కొందరి స్వార్థం కోసమేనని తెలిపారు. అలాగే పైపులైన్ కోసం తవ్విన గుంతలో పడిన 18 వార్డు వృద్ధురాలు గంధం సంతోషమ్మ కాలు విరిగిందని దానివల్ల ఇంటిని పోషించే ఆమెకు పెనుబారం పడిందని, ఆమెకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, అలాగే ఐదో వార్డులో ఇంటి ముందు కాలువలు లేక కాలువ ముందుకు పోవడానికి స్థలం లేక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారని ఐదు సంవత్సరాల నుండి అందరి నాయకులు వెంబడి తిరిగిన ప్రజలు వేసారి పోతున్నారని వెంటనే ఈ సమస్యలను పరిష్కరించకుంటే మున్సిపాలిటీ, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, గంధం భరత్ కుమార్, కొత్త గొల్ల శంకర్, గంధం కొండన్న, గంధం హనుమంతు, గోకారయ్య సుందర్ రాజ్, నరసింహ, శివన్న, బలకిష్టమ్మ, కురుమూర్తి,జగత్ పల్లి నరసింహ, లక్ష్మి మరియు కాలనీ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నీరవధిక సమ్మెకు ఏకగ్రీవ తీర్మానం..

- జీతాలు పెంచడం లేదని కార్మికుల ఆవేదన...
- సమ్మె అనుమతికి పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీధర్‌కు వినతి పత్రం..



అక్షర వేదం/జైపూర్ :మార్చి 26: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శ్రీరాంపూర్ డివిజన్ ఇందారం ఓసిపి గనిలో గుత్తేదారుగా పనులు చేస్తున్న వరాహ ప్రైవేట్ కంపెనీ జీతాలు పెంచడం లేదని కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గని యాజమాన్యానికి ఫిర్యాదు చేసి, సమస్యలు పరిష్కారం కానీ యెడల నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరికలు జారీ చేశారు.అదే క్రమంలో సమ్మెకు అడ్డు రావద్దని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓసిపి గనిలో పనిచేయుచున్న అన్ని విభాగాలలోని కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ పనిలో చేరి దాదాపు రెండు సంవత్సరాలకు చేరుతున్న జీతాలు పెంచలేదన్నారు. పని స్థలాల్లో సరైన వసతులు, సౌకర్యాలు లేకపోయినా ఓర్చుకొని విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కంపెనీ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులంతా పలుమార్లు వారి సమస్యల పై వరాహ కంపెనీ ప్రతినిధులకు మేనేజర్లకు వినతి పత్రాలు అందజేసిన కూడా ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. మా డిమాండ్లను అంగీకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఈ నెల 29 నుండి నిరవధిక సమ్మెను చేపడతామని ఏకాగ్రీవంగా తీర్మానించుకొని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరాహ కంపెనీ అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

- పెద్దపల్లి ఆర్డీవో బి. గంగయ్య



అక్షర వేదం/పెద్దపల్లి :మార్చి 26: ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు,ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి, మైనింగ్ శాఖ ఉప సంచాలకులు,లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు



అక్షర వేదం/పెద్దపల్లి: జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడిలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ..బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసి దేశవ్యాప్తంగా నిరుద్యోగం లేకుండా చేస్తా అని హామీ ఇచ్చిన ప్రధానమంత్రి మోడీ అన్యాయం చేశారని నిరుద్యోగులతో చెలగాట మాడితే సహించేది లేదని వెంటనే మోడీ ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు.

# మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం ఆర్భాటాలు అధికం

- డంపు యార్డ్‌ను తొలగించి రైతు బజార్‌ను ఏర్పాటు చేయాలి
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్



అక్షర వేదం/బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం ఆర్భాటాలు అధికం అని బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అఫ్జల్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎండి అఫ్జల్ మాట్లాడుతూ... బెల్లంపల్లి పట్టణం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, మున్సిపల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేసే శ్రద్ధ పట్టణ సమస్యలపై, అభివృద్ధిపై చూపెట్టకపోవడం విడ్డూరం అని అన్నారు. బజార్ మెయిన్ రోడ్డు, స్థానిక కోర్టు ఆవరణ బూడిద గడ్డ బస్తీలో రైతు బజార్ ని ఇప్పటి మున్సిపల్ కమీషనర్ కూరగాయల మార్కెట్ ను దౌర్జన్యంగా తీసివేసి అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజల అనారోగ్యాల పాలవుతున్నారు అని విమర్శించారు. వెంటనే అక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ తొలగించి మళ్లీ అదే విధంగా రైతు బజారు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో ప్రజలకు ఇబ్బంది కాకుండా ఐదు ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యేను, మున్సిపల్ కమీషనర్ ను కోరారు.


# సంక్షేమ అధికారి మరణం కార్మికులకు తీరనిలోటు: సీఐటీయు కుంట ప్రవీణ్ కుమార్



అక్షర వేదం /8 వ కాలనీ :మార్చి 26:రామగుండం-2 ఏరియా లోని ఓసిపి- త్రీ ప్రాజెక్టులో సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తూ 8వ కాలనీ లో నివాసం ఉండే మాథ్యూ పాగోలు రాజు బుధవారం తెల్లవారుజామున 03:00 గంటలకు గుండె సంబంధిత వ్యాధి తో ఇబ్బంది పడగా కుటుంబ సభ్యులు గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మరణించినట్టుగా డాక్టర్లు తెలియజేశారని సీఐటీయూ ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచి, భౌతిక కాయానికి నివాళులర్పించారు, కార్మికులతో మమేకమై కార్మికుల సమస్యల మీద ప్రతి ఒక్కరితో సమయాన్ని వేక్షించి కార్మికులకు సంక్షేమాన్ని అందించిన రాజు గుండెపోటుతో మరణించడం కార్మికులకు తీరని లోటుని ఆయన జ్ఞాపకాలను కార్మికుల అందరి తరపున గుర్తు చేసుకున్నారు. వివిధ యూనియన్ నాయకులు, అధికారులు హాజరైన భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ బలగాన్ని పూలే అంబేడ్కర్ కాన్షీరామ్ దారిలో బలంగా నడిపించాలి

అక్షర వేదం/కాటారం: బిసి ఎస్సీ ఎస్టీ హక్కుల రాజ్యాధికార సాధన నూతన ఆవిర్భవ వేదిక కోసం 31-03-2025 మధ్యాహ్నం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఎస్ వి కే హైదరాబాదులో జరిగే బీసీ ఎస్సీ ఎస్టీలకు అగ్రకుల ప్రజాస్వామ్య వాదులకి యుగయుగాలుగా తరతరాలుగా తెలంగాణ పీడిత ప్రజలను పడుతున్న అంతులేని దుఃఖం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తొంభై శాతం అత్యధిక బీసీ ఎస్సీ ఎస్టీ జనాభా కలిగిన రాష్ట్రం తెలంగాణ అలాంటి ప్రజలు అత్యంత దోపిడీకి గురైంది కూడా ఈ తెలంగాణ,దేశంలోనే ఎక్కడ లేనంత అగ్రకుల రెడ్డి రావు పటేల్ పట్వారి భూస్వామ్య వ్యవస్థ ఉన్నది కూడా ఇక్కడే ఈ అగ్రకుల జనాభా మొత్తం కలిపితే పట్టుమని పది శాతం లేదు కానీ ఈ పది శాతం అగ్రకులాలు తొంభై శాతం బిసి ఎస్సి ఎస్టి లను బానిసలుగా మార్చుకున్నారు.ఇది యుగయుగాలుగా తరతరాలుగా సాగుతూ వస్తుంది. మనువాదం నుండి ముస్లిం పాలన వారికి మరింత జటిలంగా మారింది ఆ తరువాత 1947 నుండి ఈ దోపిడికి వ్యతిరేకంగా వచ్చిన అన్ని ఉద్యమాలకు అగ్రకుల వారే తిరిగి మళ్లీ నాయకత్వం వహించారు. అదే బీసీ ఎస్సీ ఎస్టీ బానిసలను మళ్ళీ బలిపీఠం ఎక్కించి మరి బలి తీసుకున్నారు. దారి దిక్కులేని ఉద్యమాలు జరిగిన చివరికి బిసి, ఎస్సీ, ఎస్టీల బానిస సంకెళ్లను తెంపింది మాత్రం భారత రాజ్యాంగం విప్లవ గ్రంథం మాత్రమే ఆ రాజ్యాంగం చూపిన రాజ్యం, నిర్మించడానికి. రాజ్యాంగం ద్వారా బాగుపడ్డవారు తమ పీడిత జాతులు విముక్తి కోసం నాయకత్వం వహించాలి అదే ఆయుధాలను ఒక్కొక్కటి వెతికి పట్టుకొని యుద్ధం చేస్తే ఈ తెలంగాణలో బానిసల భూకంపం వస్తుంది తెలంగాణ రాజ్య సింహాసనం చేజిక్కుతుంది అందుకోసం ఈ తెలంగాణలో సమస్త సంబంధ వర్గాలైన తొంభై శాతం బీసీ ఎస్సీ ఎస్టీ బలగాన్ని పూలే అంబేడ్కర్ కాన్షీరామ్ దారిలో బలంగా నడిపించాలని అందుకోసం ఒకపక్క బీసీ ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన రావలసిన సమస్త రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేస్తూనే మరో పక్క రాజ్యాధికారం కోసం యుద్ధం ప్రారంభించాలి.ఇదే మనం చేయాల్సిన ధర్మం ఇందుకోసం తెలంగాణలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల కుల సంఘాల ప్రజా సంఘాలలో పూలే అంబేడ్కర్ వేదికలో మేధావి వర్గంలో బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాలలో పనిచేసే వారందరిని ఒక భావజాలం కింద కలిపి ఒక ఐక్య కార్యాచరణ వేదికగా రూపొందించాలని ఈ హక్కులు మరియు రాజ్యాధికార జేఏసీ ని ఏర్పాటు చేస్తున్నాం అని మీ అందరికీ తెలియజేస్తున్నాను బిసి ఎస్ సి ఎస్టి ప్రకటించింది.



## పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి: పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్



అక్షర వేదం/పెద్దపల్లి మార్చి26: పట్టణంలో అన్ని వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ పలు వార్డులో పర్యటించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతిరోజు రెండు వార్డులో శానిటేషన్ డ్రైవ్ చెయ్యడం జరుగుతుంది అని ప్రతిరోజు వార్డులో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది,చెత్త ఆటో రిక్షా,చెత్త ట్రాక్టర్లు వస్తున్నప్పటికీ వార్డు ప్రజలు చెత్తను,ప్లాస్టిక్ కవర్లు,సీసాలు మురికాలువలో పడివేస్తున్నారని వాటి వల్ల మురికినీరు వెళ్లకుండా మీఇంటి ముందే నీరు నిలిచి దోమలు ఏర్పడి రోగాల బారిన పడతారని అన్నారు.దయచేసి పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి చెత్త రిక్షాలకు చెత్తను,ప్లాస్టిక్ కవర్లను,సీసాలను వేరుచేసి అందజేయాలని అన్నారు.అలాగే అమర్ నగర్ నుండి పెద్దమజిద్ వరకు జరుగుతున్న అమృత్ 2 పైప్ లైన్ పనులను ఏఈ సతీష్ తో కలిసి పరిశీలించారు పైప్ లికేజ్ పనులను త్వరగా పూర్తి చేసి పట్టణప్రజలకు,ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమంలో ఏఈ సతీష్, వార్డు ఆఫీసర్ సుధీర్,వర్క్ ఇన్స్పెక్టర్ బండి అనిల్ కుమార్,మున్సిపల్ సిబ్బంది బొంగోని అనిల్,వునుకొండ మధు పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సమితి సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఏంతో మేలును చేకూరుస్తున్నాయి

● మెడికల్ ఆఫీసర్ గుగులోత్ రవి

అక్షర వేదం/మరిపెడ రూరల్:– ప్రగతి సేవా సమితి సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలును చేకూరుస్తున్నాయని మరిపెడ మండల మెడికల్ ఆఫీసర్ గుగులోత్ రవి అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్లలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ గుగులోత్ రవి, ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతోపాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 96 మందిని పరీక్షించగా 42 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెదుపాక వెంకన్న,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుద్దేల సుస్మిత, శంకర కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్ అమర్నాథ్, ప్రగతి సేవా సమితి తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్, అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి,మరిపెడ కో ఆర్డినేటర్ బాశిపంగు వీరబాబు,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్, యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోత్ విజయ, చిల్లంచర్ల కో ఆర్డినేటర్ అలువాల మంజుల, గాలివారిగూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, తాళ్ళఊకల్ కో ఆర్డినేటర్ మట్టే మహబూబ, అమ్మనాయక్ తండా కో ఆర్డినేటర్ ఏడేళ్లి సునీత, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మండల నలుమూలల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం

● ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్‌పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ● అన్ని ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స



అక్షర వేదం/కోరుట్ల మార్చి 26: మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఇప్పటికే ఎం తోమంది నిరుపేదలకు ఉచిత వైద్య స దుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్స రాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వ హించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిం చారు. వివరాల్లోకి వెళితేజగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ.భవ్యశ్రీ అను బాలిక రాధా ధ ర్మరాజుల కుమార్తె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవ డంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వా హకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమ నించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అన్వి ఉమెన్స్ ఆసుపత్రి లో అడ్మిషన్ ఇప్పించి చికిస్త ప్రారంభిం చారు.బాలికకు వైద్య పరీక్షలు నిర్వహిం చిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తిం చారు. వెంటనే ఈ విషయాన్ని వారి తల్లి దండ్రులకు వివరించి ఆపరేషన్ చేయా లని సూచించారు. తల్లిదండ్రుల అనుమ తి మేరకు ఆపరేషన్ ను విజయవం తంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపో యిన కణతిని తొలగించారు.ఈ ఆప రేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమా రు రూ.80 వేల వరకు ఖర్చు అవుతుం డగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గ మనించిన ఆసుపత్రి నిర్వాహకులు మె ట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆ ధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థి తిని గమనించి మానవత్వంతో ముందు కు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహిం చిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చి ట్నేని హేమా రెడ్డి రఘులకు కుటుంబ స భ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందు కు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరి సర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఇలాంటి సేవా కార్య క్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాదిగలకి మంత్రి పదవి ఇవ్వాలి



అక్షర వేదం/మంథని:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయబోయే మంత్రివర్గ విస్తరణ లో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి.మాదిగ జే ఏ సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్.తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి రాష్ట్రం లో అతిపెద్ద కులమైన మాదిగలు ముఖ్యపాత్ర పోషించినారు. మాదిగల జనాభా ప్రతిపాతికన రాష్ట్ర ప్రభుత్వం చేయబోయే మంత్రివర్గ విస్తరణ లో భాగంగా మాదిగలకు మంత్రి పదివి ఇవ్వాల్సిందిగా మాదిగల ఆకాంక్ష గా తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల చిరకాల డిమాండ్ ఐన ఎ బి సి డి వర్గీకరణ తో పాటు రిజర్వేషన్ 9% ఇచ్చి మాదిగల పట్ల తన నిబద్ధత ను తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అదే మాదిగల పట్ల ఆలోచన చేసి మాదిగలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని మాదిగ జే ఎ సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## 'ఉగాది పురస్కారాలు-25' ఎంపికకు ధరఖాస్తుల ఆహ్వానం

● సర్వేజనా సుఖినోభవంతు అధ్యక్షుడు

లయన్ డా.ఈఎన్ఎస్ నారాయణ మాస్టర్



హైదరాబాద్, మార్చి 26 (అక్షర వేదం) : శ్రీ విశ్వావసు నామ తెలుగు సం.ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాలలోని, జిల్లాలో మారుమూల పల్లెలో, పట్టణాలలో మట్టిలో మాణిక్యాల్లాగా దాగి వున్న కవుల, కళాకారుల, రచయితల, విద్యావంతుల, ఉపాధ్యాయుల, మేథావుల, వైద్యుల, సమాజ సేవకుల, ఆద్యాత్మిక, యోగ గురువుల, కార్మికుల, కర్షకుల, క్రీడాకా రుల, ప్రతిభను, సేవలను గుర్తించి వారికి 'శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది–2025 పురస్కారాన్ని' ఇచ్చి ఘనంగా సత్కరించి వారి ప్రతిభను, సేవలను ప్రోత్సాహించాలనే సదుద్దేశ్యంతో ప్రముఖ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ సర్వేజనా సుఖినోభవంతు ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న హైదరాబాద్ లో 8వ సం. 'ఉగాది పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు సర్వేజనా సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇఎన్ఎస్ నారాయణ మాస్టర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకుగాను సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, వృద్ధుల, వికాలంగుల, విద్యా, వైద్యం, సాహిత్యం, సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, కరాటే, ఆధ్యాత్మికం, వ్యవసాయం, ఉపాధి కల్పన, నాటక రంగం, టివి, సినీరంగాలలో సేవలందిస్తున్నవారు, ప్రతిభావం తులు పురస్కారాల ఎంపిక కొరకు వారి సేవాలను, ప్రతిభను, గురించి తెలియచేసే సర్టిఫికెట్స్, ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన పురస్కారాల సర్టిఫికెట్స్ ఫోటోలు, జిరాక్స్ కాపీలతో పాటు 4 పాస్పోర్టు సైజు ఫోటోలను ధరఖాస్తుకు జతచేసి మార్చి 31లోపు తమ ఆఫీసు అడ్రస్ 'సర్వేజనా సుఖినోభవంతు' డోర్ నెం. 1–20–164, గోకుల్ నగర్, వెంకటాపురం, పోస్టు: తిరుమలగిరి, సికింద్రాబాద్–15 నకు పంపాలని కోరారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 9652347207 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్నిషిప్ పథకం (పీఎంఐఎస్)లో చేరండి

● ప్రిన్సిపాల్: డాక్టర్ కె. వెంకయ్య



అక్షర వేదం/కోరుట్ల మార్చి 26: కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యవ హారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో జరుగుతున్న ప్రధానమంత్రి ఇం టర్నిషిప్ పథకం "రెండవ దశ"లో చే రడానికి అర్హత గల విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవా లని జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కే.వేంకయ్య సూచిం చారు. కళాశాలలో బుధవారం రో జున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ,పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఇంటర్మీడి యట్, డిగ్రీ,ఐటిఐ, పాలిటెక్నిక్ వం టి కోర్సులు పూర్తి చేసిన వారు ఈ పథకంలో చేరటానికి అర్హులని, అ ర్హత గల అభ్యర్థులకు నెలకు 5 వే ల రూపాయల చొప్పున 12 నెలల పాటు నెలవారీగా భత్యంను ప్రభు త్వం మంజూరు చేస్తుందని,ఈ అ వకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన విద్యార్థినీ, విద్యా ర్థులకు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాల నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాల ని, రిజిస్ట్రేషన్ చేయించుకోవడాని కి ఈ నెల 31 వరకు ప్రభుత్వం గ డువు ఇచ్చిందని స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు దాదాపు 6 నెలల పాటు శిక్షణ ఉంటుందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు అర్హత గల అభ్యర్థులు ఈ పథకంలో వెంటనే రిజిస్ట్రేషన్ చే సుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ తొంటి దేవన్న, కళాశాల అకా డమిక్ కో– ఆర్డినేటర్ బిల్ల రాజేంద ర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కుమార్ లతోపాటు లెక్చరర్లు గట్ట య్య,శ్రీకాంత్, సత్తయ్య తదిత రులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సాధనే లక్ష్యంగా యాదవులందరం ముందుకు సాగుదాం

● యాదవ సంఘం అడహాక్ కమిటీ

జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గన వేని మల్లేష్ యాదవ్

అక్షర వేదం/కోరుట్ల మార్చి26: రాజ్యాధికార సాధనే లక్ష్యంగా యా దవులందరం కలిసి కట్టుగా ముం దుకు సాగుదామని యాదవ సం ఘం అడహాక్ కమిటీ జగిత్యాల జి ల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారుమెట్ పల్లి మం డలం రాజేశ్వర్ రావ్ పేటలో గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని ని ర్వహించి సభ్యత్వాలతో సంఘ బ లోపేతం యాదవుల సమస్యల ప రిష్కారం హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారుఅనంతరం రాజేశ్వర్ రావ్ పేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 27 మంది యాదవులు సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా కార్యవర్గ సభ్యుడు తొ ట్ల చిన్నయ్య యాదవ్ ఇంచార్జీలు తిప్పణవేణి రవి యాదవ్ , అంకం శంకర్ యాదవ్,గుండెల నాగేష్ యాదవ్ ,పంతంగి రాజేందర్ యా దవ్, లతో కలిసి సభ్యత్వ రసీదు లను అందించిన జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్.ఈకార్యక్రమంలోయాదవ సంఘ సభ్యులుఎర్రగొల్ల బాలరాజ్ యాదవ్, ఎర్రగొల్ల మల్లే ష్ యాదవ్, పెండేల చిన్న శ్రీను యాదవ్, దానవేణి మహేష్ యా దవ్, ప్రకాష్ యాదవ్, రమేష్ యా దవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం

అక్షర వేదం/మంథని: మార్చి 26: మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ అద్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు,గ్రామాలలో మంచినీటి సరఫరా,నర్సరీల నిర్వాహణ,వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన ఫించనుదారుల జాబితా సమర్పించుటకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదేశములు జారీ చేయడమైనది.మూడు రోజులలో ఇంటి పన్నుల టాక్స్ వంద శాతం వసూలు చేయాలని, మార్చి ముప్పైఒకటి లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల నుండి రుసుముల చెల్లింపులు పూర్తి చేయాలని,ప్రతి పంచాయతీ కార్యదర్శి సెగ్రిగేషన్ షెడ్డు కి వెళ్లి కంపోస్టు తయారీ,చెత్త సేకరణ జరుగుతున్న విధానాన్ని పరిశిలించాలని ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ మార్చి ముప్పై లోపు పూర్తి చేయాలని ఎల్ పి ఓ సతీష్ కుమార్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కే.సతీష్ కుమార్,యం పి ఓ శేషయ్య ఏఈ శ్రీధర్,వరప్రసాద్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## లలిత కళా సమితి అధ్యక్షులుగా గోధుర్ మురళి

- ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్య



అక్షర వేదం/కోరుట్ల మార్చి 26: లలితకళా సమితి నూతన అధ్య క్షులుగా గోధుర్ మురళి, ప్రధాన కా ర్యదర్శిగా కోటగిరి చైతన్యలు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. బుధవారం లలితకళాసమితి భవనంలో ఏర్పా టు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లుగా ప్ర స్తుత అధ్యక్షులు మట్టెల గంగాధర్, లలితకళాసమితి కన్వీనర్ మరి యు న్యాయ సలహాదారులు మరి యు జగిత్యాల జిల్లా రంగస్థల కళా కారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి లు ప్రకటించారు. నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రె సిడెంట్ గా మట్టెల గంగాధర్, ఉపా ధ్యక్షులుగా తిరుక్కోవేల లక్ష్మణ స్వామి, దేశిరాజు అంజయ్య, బం డారి గంగారాం, కోశాధికారిగా తంగ ళ్లపల్లి నవీన్ కుమార్, సహాయ కా ర్యదర్శులుగా మహేందర్, సొప్పరి శ్రీనివాస్, జగదీశ్వర్, మర్రి భాస్కర్, సలహాదారులుగా సౌడాల కమలా కర్, మాన్కల గంగాధర్, అందె మా రుతి, ఇల్లేందుల అరుణ్ కుమార్, పరాంకుశం నర్సయ్య, నాట్యాచా ర్యులుగా భూపతి గౌడ్, పిన్నమ్ శె ట్టి మధు, బండి చంద్రశేఖర్, అని ల్, మీడియా ఇంచార్జ్ లు గా ఎలిగే టి కృష్ణ,గంగా శ్రీనివాస్, సంజీవ్, దుంపేట స్వామిగౌడ్,తరి రాజశే ఖర్, కార్యవర్గ సభ్యులుగా రాజా రామ్, యస్. ఏ. రాజు, పి.ఎల్.రె డ్డి, ఎం.డి. షాబీర్, ఎం.విజయ్, దినేష్, నాగభూషణ్, బండి రవి, బి. భూమయ్య లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## మంత్రివర్గంలో మా.. సామాజిక వర్గానికి అవకాశం కల్పించండి...

అక్షర వేదం/డోర్నకల్: మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్యేలు బాలు నాయక్ , మాలోత్ రాందాస్ సహా పలువురు నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో తమ లంబాడీ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుతూ రాసిన లేఖను సీఎంకు అందించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న లంబాడీ సామాజిక వర్గం గత ఎన్నికల్లో పూర్తిగా కాంగ్రెస్ కు అండగా నిలచిందని ప్రస్తావించారు. 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ లంబాడీల అభివృద్ధికి సహకరిస్తుందని ఆశిస్తున్నామని వారు అన్నారు. మంత్రి వర్గ విస్తరణలో లంబాడీ లకు స్థానం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లకు కూడా లేఖ రాశామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలిపారు.



# మెట్‌పల్లిలో మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం

**• 346 ఆటోలకు ఆటో ముందు, వె నక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణి కులకు కనిపించే విధంగా స్టిక్కరింగ్ చేయడం జరిగింది**



అక్షర వేదం/కోరుట్ల మార్చి 26: మహిళలు, వృద్ధులు, ప్రయాణికు లు సురక్షిత ప్రయాణం, భద్రత కో సం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "మై ఆటో ఇస్ సేఫ్" అనే కార్యక్రమంను మెట్ పల్లి పట్టణం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, వృద్ధు లు, ప్రయాణికుల సురక్షిత, భద్రత కొరకు మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉం దని అన్నారు. జగిత్యాల జిల్లాలో సుమారు 4000 లకు పైగా ఆటో లు ఉన్నాయని, ఇప్పటి వరకు 25 00 లకు పైగా ఆటోలకు క్యు ఆర్ కోడ్ తో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మిగతా ఆటోలకు కూడా ఈ యొ క్క స్టిక్కరింగ్ వేయడం జరుగు తుందని అన్నారు. కాగా బుధవా రం మెట్ పల్లి పట్టణంలో సుమారు 346 ఆటోలకు (ఆటో ముందు, వె నక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయా ణికులకు కనిపించే విధంగా) స్టిక్క రింగ్ చేయడం జరిగిందని, ప్రయా ణికులు ఎవరైనా ఆటోలో ప్రయా ణించే ముందు మొదటగా ఆ ఆటో కు ""మై ఆటో ఇస్ సేఫ్" అనే స్టిక్క రింగ్ ఉందా అని గమనించాలని సూచించారు.ఆటోలో ప్రయాణిస్తు న్నప్పుడు ఏదేనా సమస్య ఎదురై తే ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూ ర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమ ర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్ష న్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపం లో స్పందించినప్పుడు పోలీస్ వా రు ఆ యొక్క సమాచారం ఆదా రంగా వెంటనే స్పందించి సంఘ టన స్థలానికి చేరుకోవడం జరుగు తుందన్నారు. కాగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీ స్ శాఖ ఇతర శాఖలతో సమన్వ యంగా పనిచేస్తుందన్నారు. ఇందు లో భాగంగా "సురక్షిత ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి తరచూ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను సందర్శిస్తూ వాటి ని వారణకు తగిన చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదల నివారణలో ఆటో డ్రైవ ర్లు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమా ద రహిత జిల్లాగా మార్చడానికి కృ షి చేయాలని సూచించారు.ఈ కా ర్యక్రమంలో డిఎస్పి రాములు, ఆర్టీ ఓ శ్రీనివాస్, మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై లు కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రై వర్లు, ఓనర్స్ పాల్గొన్నారు.

# లయన్ నైనదేవికి 'మహిళరత్న పురస్కారం-2025' ప్రదానం

**• అందజేసిన మానవ హక్కుల కమిషనర్ మాజీ చైర్మన్ జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య**



హైదరాబాద్, మార్చి 26 (అక్షర వేదం) : తార్నాకకు చెందిన ప్రముఖ సమాజ సేవకురాలు రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ లయన్ నైనాదేవి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆదర్శ్ లో, ట్రెజరరిగా ఉంటూ ఇటివలనే లయన్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-ఎ కు తన సొంత ఖర్చులతో అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్ ఉచితంగా అందజేసి విద్య, వైద్యంలాంటి పలు సామాజిక సేవలలో గత 10 ఏళ్లుగా సేవలు అందిస్తున్న లయన్ నైనదేవి యొక్క నిస్వార్థ సమాజ సేవలను గుర్తించి ప్రముఖ 'సర్వేజనా సుఖినోభవంతు సామాజిక, సాహిత్య సేవ సంస్థ, హైదరాబాద్ 8వ వార్షికోత్సవ సందర్భంగా ఇటివల బాగ్ లింగంపల్లి సుందరయ్య కళా నిలయంలో సర్వేజనా సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఈ.సూర్యనారాయణ మాస్టర్, ఎస్.సూర్యతేజ సుబ్రాంత్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హైకోర్టు రిటైర్ జడ్జ్, రాష్ట్ర మానవ హక్కుల కమిషనర్ మాజీ చైర్మన్, హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య, లయన్ డా.కె.మహేందర్ కుమార్ రెడ్డి, 1వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్(డిస్ట్రిక్ట్ 320-ఎ), ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ పిఎస్.నారాయణ చేతుల మీదుగా మహిళ రత్న పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లయన్ నైనదేవిని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-ఎ రిజియన్-2 ఆర్.సి.పి. ఉమా శంకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆదర్శ్ చార్టర్ ప్రెసిడెంట్ లక్ష్మీ సోమయాజులు, అధ్యక్ష, కార్యదర్శులు సురేఖ సుజాత, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు అందజేశారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే ఎండుతున్న పంటలు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

**• ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



అక్షర వేదం/జోగులాంబ గద్వాల/కేటీదొడ్డి: ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రామాల్లో పంటలు ఎండిపోయాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గద్వాల నియోజకవర్గం కెటీదొడ్డి మండలం కొండాపురం, వెంకటాపురం, ఉమిత్యాల, గ్రామాలకు ర్యాలెంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక ఎండిన వరి పొలాలను గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి,రైతులతో మాట్లాడి,జిల్లా కలెక్టర్ బి.ఏం సంతోష్ మరియు ఎస్.ఈ.రహిముద్దీన్ తో చరవాణి ద్వారా మాట్లాడారు.అనంతరం, జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నీరు సరఫరాలో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కల్గించడం వల్ల ఎక్కువ పంటలు ఎండిపోతున్నాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీల్లో ఏ పథకం కూడా సవ్యంగా సాగడం లేదనన్నారు.రైతు భరోస్సా,రైతు రుణమాఫీ పథకాలు ప్రభుత్వం చెబుతున్న ప్రకారమే అట్టర్ ప్లాఫ్ అయ్యాయన్నారు.ఏ గ్రామంలో చూసినా రైతు భరోసా,రుణమాఫీ అందని రైతులు కోకొల్లలుగా ఉన్నారన్నారు.వీటికి తోడు మళ్లీ వేసిన పంటలు సహితం ఇలా నీళ్లు కరెంటు సమస్యలతో ఎండిపోతుంటే రైతుల బాధలు చెప్పనలవి కాదన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 448 మంది అన్నదాతలు ప్రభుత్వ నిర్వాకం వల్ల బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు.ఇంత జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఆర్థిక,వ్యవసాయ,విద్యుత్‌శాఖల సమన్వయంతో పని చేస్తే గ్రామాల్లో ఒక్క పంట కూడా ఎండిపోయేది కాదని,అలాగే రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు జరిగినా రైతుల మరణాలు ఉండేవి కాదన్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు సీఎంకు మాజీ సీఎంపై దుమ్మెత్తి పోయడం తప్పా మరొకటి లేదన్నారు.ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బి.ఆర్.ఎస్.పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మోనేష్,అంగడి బస్వరాజు,పటేల్ జనార్ధన్ రెడ్డి,డి.శేఖర్ నాయుడు, ఎస్.రాము నాయుడు,శ్రీరాములు, బిచుపల్లి, కురువ పల్లయ్య,బాసు గోపాల్, వెంకటేష్ నాయుడు, రాయపురం వీరెష్,కృష్ణ రెడ్డి,నక్కరవి,కిషోర్, నరసింహులు,మద్దిలేటి, వీరెష్ గౌడ్,ముని మౌర్య, తిరు మలేష్ ప్రహ్లాద్,చిన్న,సామెల్, ఆంజనేయులు, చిన్నహనుమంతు, కృష్ణ, అనిల్,నాయుడు,నల్లగట్టు రాముడు,కామేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాది హత్యను ఖండించిన ఖని న్యాయవాదులు..

**• న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలి: ఖని బార్ అసోసియేషన్ డిమాండ్**



అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 26: హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ ను నడిరొడ్డుపై హత్య చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. న్యాయ వ్యవస్థలో భాగంగా బాధితుల పక్షాన న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో బాధితులకు రక్షణగా నిలిచేందుకు న్యాయవాదులుగా తమ వంతు బాధ్యత చేపడుతామని వ్యక్తిగతంగా ఎవరిపై మాకు ఎలాంటి ద్వేషం ఉండదని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హేయమైన ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని సీనియర్ అడ్వకేట్ వేల్పుల మురళీధర్ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ సీనియర్ న్యాయవాదులు సిహెచ్ శైలజ, జూపాక వెంకటి, సంజయ్ కుమార్, పులిపాక ప్రవీణ్, దాదా సలాం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివరహా స్వామి ఆలయ హుండీ ఆదాయం




అక్షర వేదం ప్రతినిధి/కమాన్ పూర్ మార్చి 26: మండల కేంద్రంలోని స్వయం భూ క్షేత్రమైన ఆదివరహా స్వామి హుండీ ఆదాయం బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది అక్టోబర్ మాసంలో హుండీ ఆదాయం లెక్కించగా ఆరు నెలల అనంతరం హుండీ ఆదాయం లెక్కింపు చేశారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం పెద్దపల్లి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొసన కాంతారెడ్డి పర్యవేక్షణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివరహా స్వామి ఆలయ హుండీ ఆదాయం 5,15,694 వచ్చినట్లు వెల్లడిం చారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో దేవాదా య శాఖ అధికారులు, సిబ్బంది, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆక్సిడెంట్ ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ మరణం



అక్షర వేదం/కాటారం: నిన్న తెల్లవారు సమయంలో అంతర్జాతీయ ప్రసంగికులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణ వార్త క్రైస్తవ లోకాన్ని ఎంతో దిగ్భ్రాంతికి, గురిచేసింది. ఆయన మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటుగా ఉన్నదని, ఆయన మరణము యాక్సిడెంట్ ద్వారా జరిగింది అని ఉదయము వార్త వచ్చినప్పటికీ అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి అక్కడ దైవజనులు సంఘాలు రాజమండ్రిలో నిరసన తెలియజేయగా అనుమానాస్పద మృతిగా ఎఫ్ఐఆర్ చేస్తామని విచారణ చేస్తామని పోలీస్ శాఖ వారు హామీ ఇచ్చినట్లుగాసమాచారం అందింది అని కాటారం డివిజన్లో ఉన్న సంఘాలు సేవకులు అందరు కలిసి దైవజనులు ప్రవీణ్ పగడాల మృతి నిమిత్తం సంతాపం తెలియజేస్తూ కొవ్వొత్తి ర్యాలీ చేసి అలాగే వారి మరణం విషయమై సంపూర్ణమైన నిస్పాక్షికమైన విచారణ చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల, మహాదేవపూర్ మండలం, మలహర్రావ్ మండల, పలిమెల మండలం, మహాముత్తారం మండలం, ఆయా చర్చి సంఘాల పాస్టర్లు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ వెంకటేశ్వర్లు ఇక లేరు.!



అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 26: కరోనా సమయంలో వేలాది కుటుంబాలకు దేవుడు హెూమియోపతి డాక్టర్ కె వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బుధవారం హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ప్రముఖ హెూమియోపతి వైద్యుడిగా నాలుగు దశాబ్దాలుగా పేదల వైద్యుడిగా సేవలు అందించిన డాక్టర్ కె వెంకటేశ్వర్లు(75) అనారోగ్యంతో మృతి చెందడం పట్ల ఈ ప్రాంత వాసులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. వైద్య వృత్తి తో పాటు పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో సుమారు మూడు దశాబ్దాలుగా లయనిజంలో పాలుపంచుకుంటూ రామగుండం లయన్స్ క్లబ్ కు కూడా అధ్యక్షుడిగా తన వంతు పాత్రను పోషిస్తూ ఈ ప్రాంత పేద ప్రజలకు సేవలు అందించారు.

# మర్రిపెల్లి గూడెంలో ఇసుక అక్రమ రవాణా

అక్షర వేదం/కమలాపూర్: మార్చి 26: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం, చర్లపల్లి మధ్యలో ఉన్న పెద్దవాగు ( గూడెం తాళ్ల రేవులో )నుండి ఇసుక మాఫియాకు తెరలెపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు నిద్రపోయారని, ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఇసుక అక్రమ రవాణాతో భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితి ఉందని స్థానిక రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# డివిజన్ ప్రెస్‌క్లబ్‌పై విష ప్రచారం చేస్తున్న ఒక యూట్యూబర్

**• అధికార ప్రతిపక్ష పార్టీలకు తొత్తుగా పని చేసేటివి మీ యూట్యూబ్ పత్రికలే**

**• మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల పట్ల ఎందుకు ఇంత వివక్ష**

**• ఆరంభంలోనే ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న డివిజనల్ ప్రెస్ క్లబ్**



అక్షర వేదం/మంథని: మార్చి 26: మంథనిలో డివిజనల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కార్యవర్గ కమిటీ కోశాధికారి గడిపెల్లి అజయ్,కార్యవర్గ సభ్యులు వెల్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రెస్ క్లబ్ ఒక ఉన్నతమైన ఆశయంతో,మంచి ఆలోచన విధానంతో,అన్ని రకాల హక్కులు పొంది చట్టబద్ధంగా పనిచేస్తుందన్నారు.గతంలో పని చేసిన క్లబ్బుల్లో పత్రిక స్వేచ్ఛను,దురాహంకారాన్ని, అవమానాల్ని భరించి విసిగిపోయి విలువలను,ఆత్మాభిమానాన్ని చంపుకొక ఆ పరిస్థితుల నుండి విడిపోవడం జరిగింది.అంతేగాని ఆ ప్రెస్ క్లబ్ ల పట్ల మేము ఏనాడు మాట్లాడిన సందర్భాలు,దాఖాలా లు లేవు. ఆ విషయాన్ని వారు గమనించాలి. మంథని కేంద్రంగా రామగిరి,కమాన్ పూర్, ముత్తారం మండలాలను కలిపి డివిజనల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తే ఒక యూట్యూబ్ నిర్వాహకుడు పూదరి సత్యనారాయణ గౌడ్ ఆ క్లబ్ లో పనిచేసే విలేకరులందరూ దొంగల ముఠా,అధికార పార్టీకి అనుగుణంగా పనిచేస్తున్నారని నిరాధారమైన ఆరోపణలు చేయడమైనది.ఆ వ్యాఖ్యలను డివిజనల్ ప్రెస్ క్లబ్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రెస్ క్లబ్ లు అనేటివి ప్రజాస్వామ్యంలో ప్రజలను సంఘటితం చేస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ఉంటాయి.ఏ పార్టీకి అనుగుణంగా పనిచేయవు. ప్రజాస్వామ్య బద్దంగా,ప్రజా సమస్యల పట్ల యూ ట్యూబ్ ఛానల్స్ అయినా,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా పనిచేస్తు ఉంటాయి.నీవు ఒక యూట్యూబ్ ఛానల్ నడిపిస్తున్నావు గా ఈ విషయం నీకు తెలియకపోవడం నీ అవగాహన రాహిత్యమని మేము భావిస్తున్నాం.జర్నలిస్టులు ఏ పార్టీకి,వ్యాపార సంస్థలకు కట్టుబడి పని చేయవు.నీ ఆలోచన ధోరణి యూట్యూబ్ న్యూస్,ఆలోచన విధానం చూస్తుంటే ఒక పార్టీ నాయకుడి మెప్పుకు అనుగుణంగా పనిచేసిన,చేస్తున్న అనుభవం ఉన్నట్టుంది.అందుకే నీవు మరో ప్రెస్ క్లబ్ లపై,విలేకరులపై బురద జల్లి, పత్రిక స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తున్నావ్.ఇప్పటికైనా అలాంటి ఆలోచనలు మానుకో యూట్యూబర్ .? నీ ఆలోచన విధానం మార్చుకొని ఎడల ప్రజాస్వామ్య బద్దంగా చట్టాలను ఆశ్రయించి తగిన చర్యలు తీసుకుంటాం.ఇంకోసారి డివిజనల్ ప్రెస్ క్లబ్ లపై,విలేకరులపై ఎలాంటి ఆరోపణలు చేసిన సహించేది లేదు. ఖబర్దార్ యూట్యూబర్ నిన్ను హెచ్చరిస్తున్నాం .

# వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: (మార్చి 26): జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ వైద్య కళాశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి అని తెలిపారు. వైద్య విద్యార్థులు చెడు అలవాట్లకు, డ్రగ్స్ కు బానిస కాకుండా క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలియజేశారు. వైద్య విద్యార్థులు తమ లక్ష్యం సాధించుకునే దిశగా కష్టపడి చదవాలని, వైద్య విద్యార్థులు ఓర్పు, సహనం అలవర్చుకొని పేషంట్ల యెడల ప్రేమతో నడుచుకోవాలని, మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.వైద్య విద్యార్థులు సేవా దృక్పథం కల్గి జీవించాలని, కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత..



- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫ్జలుద్దిన్

అక్షర వేదం/బెల్లంపల్లి: ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని బెల్లంపల్లి రూరల్ సిఐ అబ్జలుద్దీన్ అన్నారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో మంచిర్యాల డిసిపి పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ సూచనల మేరకు బుధవారం రోజు బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిెం.2 ఇంక్లైన్ బస్తి లో బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫ్జలుద్దిన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఎస్సైలు,సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో బాగంగా తనిఖీలు నిర్వహించారు. సరియైన ధ్రువ పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలను, 3 ఆటోలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ...నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని,కాలనీ లో కొత్త వ్యక్తులు,నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని, సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించినా,రవాణా చేసిన మాకు సమాచారం ఇవ్వాలని,అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు. బెల్లంపల్లి 2 టౌన్ ఎస్సై మహేందర్, తాళ్ళగురిజాల ఎస్సై రమేష్, నెన్నెల ఎస్సై ప్రసాద్, సర్కిల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ జి.నిరంజన్‌ని కలిసి మెమోరాండం సమర్పించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు



అక్షర వేదం/జగిత్యాల మార్చి 26: తెలంగాణలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు 76 సంవత్సరాలు గా వెనకబడి ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఇస్తున్న పథకాలు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి ఎస్సీ, ఎస్టీ మైనార్టీల వారితో పోల్చు కుంటే 76 సంవత్సరాల నుండి అ న్యాయం జరుగుతున్నది. ప్రధానం గా గత 10 సంవత్సరాల కాలంలో బీసీ- ఎంబిసి కార్పొరేషన్ లో ఏ ర్పాటు చేసినప్పటికీ అమలు విష యానికి వస్తే చాలా అన్యాయం జ రుగుతున్నది బీసీ- ఎంబిసీలను బాగుపరుస్తామని చెప్పిన గత ప్ర భుత్వం ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా, తెలంగాణ రాష్ట్రం లోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన కులవృత్తుల వారు నానా ఇబ్బందులకు గురి అయినారు. బీసీ ల బతుకులు దుర్భరంగా మా రాయి. కులవృత్తులకు ఆదరణ క రువైనది ఇప్పటికైనా మేము ప్రతి పాదిస్తున్న ఈ క్రింది అంశాలను ప రిగణలోనికి తీసుకొని వాటి అమ లుకు తగు చట్ట పరిధిలో చర్యలు చేపట్టుటకు ఆదేశించగలరని మా యొక్క అభ్యర్థన.తెలంగాణ రా ష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ సీలకు కల్పించిన 42 శాతం రిజ ర్వేషన్లను చట్టబద్ధత చేయాలి. రా ష్ట్రంలోని కులవృత్తుల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూ డిన రుణాలు ఇవ్వాలి. బీసీ ఉద్యో గులకు ప్రమోషన్లలో 42శాతం రిజ ర్వేషన్ కల్పించాలి.తెలంగాణ రా ష్ట్రం మాదిరిగానే దేశంలో జనగ ణనతో పాటు కులగణన చేపట్టి చ ట్టబద్ధత కల్పించాలి. తెలంగాణ రా ష్ట్రంలో ఉన్న 58 శాతం బీసీ లను మేమెంతో మాకంత వాటా అనే ని నాదం అమలు చేయాలి.తెలంగా ణ రాష్ట్రంలో ఖాళీ ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయా లి.తెలంగాణ రాష్ట్రంలో 14 జిల్లా ల్లోని 72 మండలాల్లో కురిసిన అ కాల వర్షానికి రైతులకు ఎకరానికి 2 5 వేల రూపాయల చొప్పున నష్టప రిహారం చెల్లించాలి.కేంద్రంలో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పా టు చేయాలి.రాష్ట్ర కార్యదర్శి ము సిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యు వజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొ క్కు గంగాధర్, బి.సి యువజన సం ఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తి రుపురం రాంచందర్, బి.సి మహి ళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యద ర్శి రాచకొండ రోజా (న్యా యవా ది),బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉ పాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అ ధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బి సి సంక్షేమ సంఘం పట్టణ అధ్య క్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డి నేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలోని అన్ని మసీదుల్లో పండ్లతో పంచి ఇఫ్తార్ విందు

- ఇచ్చిన రావుల చంద్రశేఖర్ రెడ్డి , ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అక్షర వేదం/వనపర్తి :రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని మజీదులలో తిరిగి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ఇట్టి ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా మాజీదు నందు ముస్లిం పెద్దలతో కలసి ప్రార్థనలు చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,జిల్లా గొర్రెలకాపరుల సహకార యూనియన్ డైరక్టర్, సోషల్ మీడియా కన్వీనర్ జనుంపల్లి బీచుపల్లియాదవ్,గంధం. పరంజ్యోతి,సర్దార్ ఖాన్,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,తాజా మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ , ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఫజల్,స్టార్. రహీమ్,సయ్యద్. జమీల్,నందిమల్ల. రమేష్,ఎం.డి. గౌస్, ఆరీఫ్,పాషా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టిస్తున్న పోన్నం ప్రభాకర్..

- హుస్నాబాద్‌లో యువజన,విద్యార్థి నేతల కృతజ్ఞత ర్యాలీ
- బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ



అక్షర వేదం/హుస్నాబాద్: హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మరియు ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకులు పొన్నం అనూప్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివారెడ్డి,ఎన్.ఎస్.యు. ఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి,పట్టణ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు వల్లపు రాజు,భూక్య సరోజన,లతో పాటు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంశీధర్ రెడ్డి,మ్యాదబోయిన శ్రీకాంత్,జూనోజు శ్రీకాంత్, అఖిల్ గౌడ్,యువజన,ఎన్.ఎస్.యు.ఐ మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు బైక్ ర్యాలీ నిర్వహించి కూడళ్లలో బాణసంచా కాల్చి సీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల జీవో నెంబర్ 18 44 కోట్ల రూపాయల తో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము అని ఒక విద్యార్థి ఉద్యమ నాయకుడు ప్రాంతానికి పాలకుడిగా అవుతే పరిపాలన ఎలా ఉంటుంది అనేది సంవత్సరం కాలంలోనే పొన్నం ప్రభాకర్ గారు చేసి చూపించి చరిత్ర సృష్టిస్తున్నారు అని ఈ ప్రాంతానికి తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ స్కూల్,ఇంజనీరింగ్ కాలేజీ 250 పడకల ఏరియా ఆసుపత్రి 400 కోట్ల పై బడి నిధులు గౌరవెల్లి ప్రాజెక్టు కొరకు అలాగే రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కోట్ల రూపాయలు రోడ్లు,సిసి పనులు నిర్మాణానికి వెచ్చిస్తున్నారు,ప్రాంతాన్ని ప్రత్యేకంగా సుందరికర్ణ కొరకు కోట్ల రూపాయలు తీసుకొని వచ్చారు అని ప్రాంతం నుంచి విద్యను అభ్యసించడానికి ఎటు 40 కిలోమీటర్లు పైబడి ప్రయాణం చేయాల్సినటువంటి అవసరం లేకుండా మన హుస్నాబాద్ ప్రాంతానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం పట్ల ప్రాంత విద్యార్థి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, వారు చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# ఐజలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని దీక్ష కార్యక్రమం



అక్షర వేదం /గద్వాల్:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు తపాల రామాంజనేయులు మాట్లాడుతూ.. గతంలో 2020లో సంవత్సరంలో ఉండేదని దానిని అధికారులు తరలించడంతో చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో ఎక్కడలేని విధంగా 5లేక 6 వేలు ప్లాట్లు గాని, పొలాలు గాని రిజిస్ట్రేషన్ ఆయ్యేవి. ఇంత పెద్ద రెవిన్యూ మండలం కలిగిన ఐజ ప్రాంతం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎక్కడా లేదు.అలాంటి రిజిస్టర్ కార్యాలయాన్ని అధికారులు ఎందుకు తరలించారు అర్థం కావడం లేదని, గతంలో ఉన్నట్టుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు.గద్వాల తర్వాత ఐజా ప్రాంతం చాలా పెద్దదని 60 నుంచి 70 గ్రామాలు ఐజ మండలానికి వస్తున్నారు.. పలు మండలాలకు ఐజ పట్టణం ఒక దిక్సూచి లా అందుబాటులో ఉంటుందని 2026 లో నియోజకవర్గ పునర్విభజనలో ఐజ ఖచ్చితంగా నియోజకవర్గం అవుతుందని గతంలో లాగా ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి స్థానిక ఎంపీ చొరవ చూపాలని లేని పక్షంలో ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐజ పట్టణ కేంద్రానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గద్వాల అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,మండల అధ్యక్షులు నాగరాజు ,చెనుగొని పల్లి శ్రీను,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్ షేన్ రావు ,పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వడ్డేపల్లి నరసింహులు, వీరయ్య ఆచారి, రామకృష్ణ, వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అయిజ పట్టణ పోలీస్ స్టేషన్‌ను, పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ





అక్షర వేదం/అలంపూర్/అయిజ: అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను ఉత్తనూరు జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల కేంద్రాలను బుధవారం జిల్లా ఎస్పీ.టీ.శ్రీనివాస్ రావు సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు.పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని,పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విద్యా శాఖ అధికారులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహణ ఉండాలనీ ఆదేశించారు.అలాగే పరీక్షా కేంద్రాలలోనికి మొబైల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్,పరికరాలను అనుమతించ కూడదని, దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు,ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు.అయిజపోలీస్ స్టేషన్ సందర్శన10వ తరగతి కేంద్రాలను సందర్శించి పరిశీలించిన అనంతరం ఎస్పీ అయిజ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను,రికార్డ్ లను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు.అందులో భాగంగా సిబ్బందితో మాట్లాడుతూ వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.అన్నీ రకాల విధుల పట్ల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలనీ,గ్రామాలలో ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు.ఫిర్యాదు దారులతో గౌరవంతో మెలుగుతూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనీ,పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు. జిల్లా ఎస్పి. వెంబడి డి.ఎస్పి.వై.మోగిలయ్య,శాంతి నగర్ సీ.ఐ.టాటా బాబు ఉన్నారు.

# గట్టులో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

అక్షర వేదం/జోగులాంబ గద్వాల్/ గట్టు (మార్చి 26): గద్వాల జిల్లా, గట్టు మండల కేంద్రములో సైబర్ క్రైమ్ అవేర్నెస్ మరియు బెట్టింగ్ యాప్ ల అవేర్నెస్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు ఎస్ ఐ కేటీ మల్లేష్ మాట్లాడుతూ..మండలంలో ఎవరైనా సరే సైబర్ క్రైమ్ కి బాధితులు కాకూడదు గుర్తు తెలియని వ్యక్తులతో ఎలాంటి ఓటీపీలు షేర్ చేయరాదు మరియు నీలిరంగు లింకులను క్లిక్ చేయరాదు అలాగే ప్రస్తుతం చాలామంది యువత బెట్టింగ్ యాప్ లోకి అలవాటు పడి అధిక మొత్తంలో అప్పులు చేసి సూసైడ్ చేసుకుంటున్నారు కావున మండలంలో ఎవరైనా కూడా దయచేసి ఇలాంటి బెట్టింగ్ యాప్ లలో బెట్టింగ్ కాశి చిన్నతనంలో జీవితాన్ని బలి చేసుకొని మీ కుటుంబం మరియు మిమ్మల్ని నమ్ముకున్న వారికి జీవితాంత షోకం కల్పించరాదు ఎవరైనా మిమ్మల్ని బెట్టింగ్ యాప్ లో బెట్టింగ్ చేయమని ప్రోత్సహించిన మీతో బలవంతం చేసి బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ చేయించిన అలాగే ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురి అయిన గట్టు పోలీస్ స్టేషన్ కు తెలుపాలని కోరారు.. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు పోను చేయాలని తెలిపారు. ఏఎస్ఐ అయ్యన్న, కానిస్టేబుల్ భీమేష్, ఉమెన్ కానిస్టేబుల్ హసీనా మరియు పోలీస్ సిబ్బంది మరియు ఆరగిద్ద యువనాయకుడు మధుసూదన్ రెడ్డి, ఎల్లం దొడ్డి మాజీ సర్పంచ్ గోవిందు, మరియు బోయలగూడెం, మాచర్ల, మిట్టదొడ్డి, గట్టు కు చెందిన కొందరు గ్రామస్తులు పాల్గొన్నారు

